క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి కృషి



ఎస్ఎస్‌తాడ్వాయి: గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నార్లాపూర్ గ్రామస్తులతో గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామంలోని సమస్యలపై ఎస్సై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. పైరవీరులు లేకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. గ్రామంలో సంచరిస్తున్న అపరిచిత వ్యక్తుల కదలికలపై సమాచారం అందించాలన్నారు. అనంతరం వెంగ్లాపూర్ గ్రామాన్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన



మొగుళ్లపల్లి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మొట్లపల్లిశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎం నరసింహారావు మాట్లాడుతూ.. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులకు పంటరుణాలు, రైతు నేస్తం పథకం కింద బంగారు ఆభరణాలపై రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. డిపాజిట్లపై అధిక వడ్డీ అందిస్తున్నట్లు వివరించారు. సైబర్ మోసాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, సుకన్య యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రంజిత్‌కుమార్, అనిల్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో వైద్యశిబిరం



మొగుళ్లపల్లి: మండలంలోని కొర్కిశాల గ్రామంలోని ఆదర్శ పాఠశాల, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో మండల వైద్యాధికారి డాక్టర్ నాగారాణి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలో 68మంది, ఆదర్శపాఠశాలో 42మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి రక్తనమూనాలు తీసి ల్యాబ్‌కు పంపా రు. ప్రిన్సిపాల్ రాకేశ్, ఎస్ఓ శైలజ, వైద్యసిబ్బంది సునీత, భిక్షపతి, శ్రీలత పాల్గొన్నారు.

పరామర్శ



రేగొండ: మండలంలోని కనిపర్తి గ్రామానికి చెందిన గువ్వ మొగిళి, రేపాకపల్లి గ్రామానికి చెందిన రంగా మోహన్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, మాజీ సర్పంచ్ సుధాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ప్రతిభ

చిట్యాల: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో మంగళవారం దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలలో మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనమిదవ తరగతి విద్యార్థి కొటం అభిలాష్ షాట్‌పుట్, సింగల్ కార్యమ్‌లో జిల్లా ప్రథమ స్థానంలో గెలుపొందాడు. ఈ సందర్భంగా అభిలాశ్‌ను ప్రధానోపాధ్యాయుడు గిరగాని కృష్ణ అభినందించాడు. డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అభిలాష్ బహుమతుల అందుకోనున్నట్లు తెలిపారు.

కరపత్రం ఆవిష్కరణ

చిట్యాల: వరంగల్‌లో డిసెంబర్ 6న నిర్వహించే జనసభను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపెల్లి మల్లేశ్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో జనసభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: బహుమతులు అందిస్తున్న ఓంకార్



వాజేడు: జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



ములుగు రూరల్: సంఘసంస్కర్తల వేషధారణలో విద్యార్థులు



ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

- అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించిన మంత్రి సీతక్క
- అంబేడ్కర్ చిత్రపటానికి పలువురి నివాళి

ఏటూరునాగారం: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క అధికారులు, గ్రామ ప్రజలతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు, గ్రామ పంచాయతీ సిబ్బందిని మంత్రి సత్కరించారు. ఈసమావేశంలో డీఆర్‌డీఓ సంపత్‌రావు, కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వావిలాల నర్సింగరావు, చిన్నఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నవీన్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అన్ని దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం అతి పెద్దది అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జ్యోతి, ఉమెన్ ఎంపర్‌మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, మున్ని, జీవనేని రాజశేఖర్, సుమలత, భాస్కర్ తదతరులు ఉన్నారు.

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని సర్వాపూర్‌లోని అంబేడ్కర్ విగ్రహనికి సీపీఎం నాయకుడు గుండబోయిన రవిగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంతోనే ప్రతి ఒక్కరూ హక్కులను పొందగలుగుతున్నారని అన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాలలో..

మండలంలోని దేవగిరిపట్నం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీలత అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘసంస్కర్తల వేషధారణలతో విద్యార్థులు అలరించారు.

రాజ్యాంగంతో స్వేచ్ఛగా జీవిస్తున్నాం..

భారత రాజ్యాంగంతో సమాజంలో స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ అన్నారు. మండలంలోని జగ్గన్నపేట బాలికల ఆశ్రమ పాఠశాలలో నెహ్రూ యువ జన కేంద్రం, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు రాజ్యాంగం దాని ఔన్నత్యం అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినుకలు బహుమతులను అందించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, బాలల పరిరక్షణ సిబ్బంది జ్యోతి, రాజు, పంచాయతీ కార్యదర్శి స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

సమకాలిన సమాజంలో భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేడ్కర్‌కు రుణపడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాలయ్య, అధ్యాపకులు ఉదయశ్రీ, భాస్కర్, కవిత, ఐలయ్య, లేజోలత, శంకర్, వందన, నాగమణి, శిరిష, రాధిక, విజేత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి సీతక్క

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని అన్నారు. నర్సింహామూర్తి, పూనెం సాయి, ఉయిక శంకర్, సర్వేశ్, ప్రతాప్, మహేష్ ఉన్నారు.



వాజేడు: పేరూరులో..

వాజేడు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం స్వరూప్‌సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు 150 అడుగుల జాతీయ జెండాను తీసుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీడీఓ విజయ, ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాజ్యాంగం విశిష్టతను వివరించారు.



వాజేడు: అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



సర్వాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి..



వెంకటాపురం(కె): ఆదివాసీల ఆధ్వర్యంలో..



ఏటూరునాగారంలో..

అంబేడ్కర్ అందరివాడు



సీతక్కకు జ్ఞాపిక అందజేస్తున్న నాయకులు

- మంత్రి సీతక్క

మంగపేట: భారత రాజ్యాంగాన్ని రచించి అనేక వర్గాలకు హక్కులు కల్పించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడు అని పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి సీతక్క మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం కమలాపురం నుంచి ఏటూరునాగారం క్రాస్ వరకు రూ.1.6 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులతో పాటు బోరునర్సాపురం నుంచి నర్సాయిగూడెం వరకు రూ.3 కోట్లతో చేపట్టే బీటీ రెన్యూవల్ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 39 లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను సీతక్క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంపత్‌కుమార్, మండల ప్రత్యేకధికారి తుల రవి, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ బద్రు, ఆర్ఐ శ్రీనివాస్, అంబేడ్కర్ విగ్రహదాత శెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, అంబేడ్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

- డీఎస్పీ సంపత్‌రావు

చిట్యాల: పోలీసులు అంకితభావంతో పని చేయాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్కిల్ ఆఫీస్, పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లో ఎక్కువగా నమోదు అయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళాల సమస్యలపై తక్షణమే స్పందించాలని అన్నారు. నేరాల నియంత్రణ కోసం పోలీస్‌లు పెట్రోలింగ్ చేయాలని అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య తలేత్తే సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీఐ మల్లేశ్, ఎస్సై శ్రావన్ కుమార్, సెకండ్ ఎస్సై ఎండీ.శాఖాన్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఎస్ఎస్‌తాడ్వాయి: బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎనగంటి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతితో కలిసి ఆయన పరామర్శించి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. మాజీ గ్రాంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మేడారం జాతర మాజీ లింగయ్య, మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, మాజీ సర్పంచులు శ్రీధర్, బాబురావు, నాయకులు దిడ్డి మోహన్ రావు, పైడిపల్లి అశోక్, సిద్దబోయిన శివరాజ్, సమ్మిరెడ్డి, పత్తి గోపాల్‌రెడ్డి, మొక్క భాస్కర్, కాయం ఎల్లయ్య, జాగృతి అధ్యక్షురాలు పుర్రి సరూప, మహిళా అధ్యక్షురాలు సామ నాగమ్మ ఉన్నారు.



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

కార్మిక వ్యతిరేక విధానాలు సరికాదు



జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న నాయకులు

- వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు తుమ్మల వెంకటరెడ్డి

ఏటూరునాగారం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభించడం సరికాదని వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం జాతీయ రహదారిపై సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదని, ఉద్యోగ భద్రత కల్పించడంలేదని అన్నారు. వలస కార్మికులను రోడ్ల పాలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీరెడ్డి సాంబశివ రెడ్డి, దావూద్,రత్నం రాజేందర్, చిట్టిబాబు, కొప్పుల రఘుపతి, గొంది రాజేష్, చిరంజీవి, రవితేజా తదితరులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి గ్రామంలోని రైతుల ఖాతాల్లో మంగళవారం సన్నధాన్యానికి సంబంధించిన బోనస్ జమ కావడంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రకాశ్ ఆధ్వర్యంలో రైతులు, పార్టీ నాయకులు జాతీయ రహదారిపై సంబురాలు నిర్వహించారు. కొనుగోలు కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు పాలాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మిఅనిల్, చాపల ఉమాదేవి, మాజీ ఉప సర్పంచ్ హరిప్రసాద్, పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాంబయ్య, సుదర్శన్, సారయ్య, కిషన్ రెడ్డి, పొన్నం సాయి, సత్యనారాయణ రెడ్డి, వెంకటేష్, సురేశ్ పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు

‘ఉపాధి’ని సద్వినియోగం చేసుకోవాలి



వెంకటాపురం(కె): క్యాటిల్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న అధికారులు



వాజేడు: రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టంకు శంకుస్థాపన చేస్తున్న సర్దార్‌సింగ్



వాజేడు: పనులు ప్రారంభిస్తున్న ఎంపీఓ

- ఎంపీడీఓ ఎం.రాజు

వెంకటాపురం(ఎం): ఉపాధిహామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎం.రాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని వెంకటాపురం, నల్లగుంట, లక్ష్మీదేవిపేట, నారాయణపురం, నర్సాపూర్ గ్రామాలలో ఈజీఎస్ కింద రైతులు నిర్మించుకుంటున్న పశువుల కొట్టం, నర్సరీలు, పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలకు ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఈజీఎస్ కింద రైతులకు, కూలీలకు ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నారగోని సునిత, ఈసీ సురేశ్, పంచాయతీ కార్యదర్శులు దామోదర్, దుర్గా ప్రసాద్, టీఏలు కుమార్, సురేష్, ఎఫ్ఏలు రామాచారి, రాధిక, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టంకు శంకుస్థాపన

వాజేడు: వర్షపు నీటిని భూమిలోకి పంపించి నిలువ చేసే రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టంల నిర్మాణాల కోసం మంగళవారం అధికారులు శంకుస్థాపనలను చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్, పేరూరు ఆశ్రమ హాస్టల్ వద్ద ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు పనులు ప్రారంభించారు. ఒక్కో నిర్మాణానికి రూ.32 వేలు ఖర్చు వస్తున్నట్లు ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ తదితరులు ఉన్నారు.

క్యాటిల్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ

వెంకటాపురం(కె): మండల కేంద్రంతో పాటు బర్లగూడెం పంచాయతీలో క్యాటిల్ షెడ్‌కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహనరావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఉపాధిహామీ పథకం అమలు చేశారని అన్నారు. అధికారులు ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి లబ్ధిదారులకు మేలు జరిగే విధంగా చూడాలని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, ఈజీఎస్ ఏపీఓ భవాని , కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రసాద్, కిరణ్, తదితరులు ఉన్నారు.



వెంకటాపురం(ఎం): పశువుల కొట్టం నిర్మాణానికి ముగ్గు పోస్తున్న అధికారులు

ఆర్థిక సాయం

వెంకటాపురం(కె): మండల పరిధిలోని చొక్కాల అంగన్‌వాడీ ఆయాగా పనిచేస్తున్న మహాలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, మంగళవారం ఆమె దహన సంస్కారాలకు అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం నుంచి రూ.10వేలను అందజేశారు. ఆర్థిక సాయం చేసిన వారిలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ చంద్రకళ, అంగన్ వాఆడీ టీచర్స్ తదితరులు ఉన్నారు.

ప్రమాదాల నివారణకు కృషి

కాటారం: రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్, రవాణా, టీజీఎండీసీ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారుల సమిష్టి కృషి ఎంతో అవసరం అని డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఆయా శాఖల అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై ఆయా శాఖల అధికారులతో కలిసి చర్చించారు. అనంతరం కాటారం, మహదేవపూర్ పరిధిలో జాతీయ రహదారిని పరిశీలించారు. ప్రమాద స్థలాలు, మలుపుల వద్ద ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, ఇసుక లారీల పార్కింగ్ ఎక్కడ ఉంటే అంతరాయం లేకుండా ఉంటుందనే విషయాలను క్షుణ్ణంగా ఆరా తీశారు. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో తీసుకోవాల్సిన ప్రమాదాల నియంత్రణ చర్యల గూర్చి వివరించారు.

సీపీఐ సభ్యత్వ నమోదు ప్రారంభం

భూపాలపల్లి అర్బన్: సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం పట్టణంలో ప్రారంభించినట్లు పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కాకతీయ కాలనీలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వాలను అందజేశారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు. 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఈ డిసెంబర్‌తో వంద సంవత్సరాల్లోకి అడుగుపెడుతుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయకాలనీ శాఖ కార్యదర్శి కన్నూరి మహేష్, నాయకులు జోసెఫ్, వైకుంఠం, రాజ్‌కుమార్, దుర్గం పుష్పలత, సరిత, రాజేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ములుగు : 9705748198
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. గణేష్ బాబు (S.R) : 9490002099, 7997958188
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944